VIVO BIO TECH
YOUR TRUSTED PRECLINICAL PARTNER

September 15, 2025

**To,**
**The Manager,**
**Dept. of Corporate Services,**
**BSE Limited,**
**Phiroze Jeejeebhoy Towers,**
**Dalal Street, Mumbai- 400001**

Dear Sir/Madam,

Subject : **Newspaper Publication of notice about Special Window for Re-lodgement of Transfer Requests of Physical Shares**

Reference : **Disclosure under Regulation 30 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015**

With reference to the above stated subject, please find enclosed herewith the Newspaper clippings for publication of notice about Special Window for Re-lodgement of Transfer Requests of Physical Shares published in Financial Express (English) & Nava Telangana (Telugu) on September 15, 2025 pursuant to SEBI Circular No.SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97, dated July 02, 2025.

This is for your information and records.

Thanking You,

Yours faithfully

**For Vivo Bio Tech Limited**
Ayinampudi Vaishnavi Kiran
Digitally signed by Ayinampudi Vaishnavi Kiran
Date: 2025.09.15 12:02:31 +05'30'
**A V Kiran**
**Company Secretary**


Encl. as above

**Registered Office:** #8-2-672/5&6, Ilyas Mohammed Khan Estate, 3rd Floor, Road No. 1, Banjarahills, Hyderabad, India - 500 034.
**Address of Preclinical Research Facility:** Sy.No:349/A, Pregnapur Village, Gajwel Mandal, Siddipet District, Telangana, India, **Pin Code:** 502311
**Email:** investors@vivobio.com, contact@vivobio.com, **Phone:** 040-23313288, **Website:** www.vivobio.com, **CIN:** L65993TG1987PLC007163.

## DEVELOPMENT PROJECTS WORTH ₹18,350 CRORE UNVEILED

# PM focuses on development and infiltration in Assam

SUKRITA BARUAH
Guwahati, September 14




Prime Minister Narendra Modi waves to the gathering during the foundation stone laying of the Polypropylene Plant, in Golaghat on Sunday. Assam chief minister Himanta Biswa Sarma and Union minister of ports, shipping and waterways Sarbananda Sonowal are also seen PMO/ANI

**INAUGURATING AND LAYING** the foundation for a slew of projects worth ₹18,350 crore in Assam on Sunday, Prime Minister Narendra Modi focused on two issues — development and "infiltration" — in his address to the people of the state, which goes to the polls next year.

The PM arrived in Assam on Saturday after visiting Manipur and had participated in the birth centenary celebrations of legendary singer, composer and filmmaker Bhupen Hazarika.

In Assam's Darrang on Sunday, after laying the foundation stones of various projects, including the Darrang Medical College and Hospital, the Guwahati Ring Road Project, and the Kuruwa–Narengi Bridge over the Brahmaputra, he echoed a statement he had made the previous day in strife-torn Manipur — the 21st century is Northeast India's time for growth and development. He also said that the BJP government is cracking down on "infiltrators" and accused the Congress of becoming "protectors of anti-nationals and infiltrators".

On development in the Northeast, Modi said, "After Independence, big cities, economies and factories were developed in Western and Southern India. During this time, a major part of Eastern India got left behind in the march to progress.

Now, the BJP government is changing that situation. Twenty-five years of the 21st century have passed by... The next part of the 21st century belongs to the East. Belongs to the Northeast. Your time has arrived. Assam's — the Northeast's — time has come. Your time has come."

He said that Assam is now one of the fastest-growing states in the country, and credited the BJP governments at the Centre and the state for this.

"India is the fastest growing country in the world and Assam is among the fastest growing states in the country.... Today, Assam is moving forward with a 13% growth rate. This is a very big achievement. This is your achievement... This success is because of the labour of the people of Assam and the effort of the BJP's double-engine government... In every election, Himanta (Biswa Sarma, the Chief Minister) ji and his team have been repeatedly getting great support. In the recent panchayat elections, Assam gave us a historic victory and blessings. The BJP government is working with the resolution of making Assam India's growth engine. Today's programme is also a part of this resolution of ours," he said.

Promising a seamless network of multimodal connectivity with the Ring Road project, which he laid the foundation stone for on Sunday, Modi said that the government has been prioritising connectivity in the region to accelerate growth.

## Steps taken to reduce crude oil & gas imports; green energy in focus: Modi

**PRIME MINISTER NARENDRA** Modi on Sunday said the BJP-led central government is taking steps to reduce imports of crude oil and gas, focusing more on exploration of fossil fuels and green energy.

Addressing a rally in Assam's Numaligarh after inaugurating and laying foundation stones for projects worth over ₹12,000 crore, Modi said that with India emerging as one of the fastest-growing economies in the world, the country is dependent on foreign nations for crude oil and gas. "To change this, the focus has to be on meeting our energy requirements. We are working on becoming self-reliant in meeting our energy needs," he said.

Modi said the country is making efforts to discover new reserves of crude oil and gas, while enhancing its green energy capabilities. The PM also highlighted the 'Samudra Manthan' initiative announced by him from the ramparts of the Red Fort on Independence Day, which will focus on exploring deep-sea reserves of oil and gas.

The country is taking rapid strides in the field of green energy and renewable power generation, he asserted. —PTI



# Rajdhani fulfils promise of getting Aizawl on railway map

DHEERAJ MISHRA
Aizawl, September 14

**SAIRANG IN MIZORAM,** a lavishly green mountainous town with meandering streams, has always been quiet — until Saturday, when a crimson red train chugged through.

The Sairang-Anand Vihar Rajdhani Express was the first to run in the state as Prime Minister Narendra Modi inaugurated the ambitious 51.38-km Bairabi-Sairang rail line, linking the state capital Aizawl to the Indian Railways network. "It's a lifeline of transformation," the PM said as he flagged off the train via video conference from Lengpui Airport.

People had come to Sairang, 20 km from Aizawl, from far and wide to witness the shrill horn sounded from the Rajdhani as it started to chug towards Bairabi — a historic moment, a proclamation by the Railways that it had fulfilled its decades-old promise to bring Aizawl on its grid. Aizawl is now the fourth state capital in the Northeast with a rail link, after Guwahati, Agartala and Itanagar.

Hurtling through the crowd along with her friend, Lalhmangaihsangi, a Class 11 student from Sairang, hops onto the window seat. It's her first train journey and she clings to the ledge of the window lest she miss the view.

"It is as if we are in the air," she says as the train passes through the Kurung Bridge, which features the tallest railway pier in Mizoram at 114 m.

# Haryana girls win two golds at world boxing event

NITIN SHARMA
Bhiwani, September 14



Jasmine Lamboriya from Bhiwani district won gold in the 57-kg category; (right) Minakshi Hooda from Rohtak district won gold in the 48-kg category in Liverpool WORLD BOXING

**A STAR-STUDDED WHATSAPP** group of Bhiwani's boxing stalwarts has been buzzing since early Sunday morning with congratulatory messages for three-time national champion Parminder Lamboriya, whose niece, Jasmine Lamboriya, upheld the region's proud boxing legacy by winning the gold medal in the 57-kg weight category at the 2025 World Boxing Championships in Liverpool, England, early on Sunday morning (India time).

Among the first to send a text applauding the tall 24-year-old, who stunned Paris Olympic silver medalist Julia Szeremeta of Poland with a commanding 4-1 verdict, was Bhiwani's most famous son — the 2008 Beijing Games bronze medalist Vijender Singh. Olympians Akhil Kumar and Jai Bhagwan, too, welcomed the latest entrant to Bhiwani's Hall of Fame with happy emojis.

Not too far from Bhiwani, another Haryana district was readying for festivities. Minakshi Hooda, another lanky 24-year-old from Rurkee Kiloi village in Rohtak district, climbed to the top of the podium at Liverpool in the 48-kg category, out-punching Paris Olympics bronze medallist Nazym Kyzaibay from Kazakhstan, later in the day.

For Minakshi, whose father ferries passengers in his second-hand auto-rickshaw in Rohtak to make ends meet, it was a fairytale ending. "Meri chhori duniya jeetegi. (My daughter will conquer the world)," her father, Srikrishna, said after her win in the quarter-finals earlier. And Minakshi, a constable with the Indo Tibetan Border Police (ITBP), did exactly that.

Back in Bhiwani, Parminder, was happy that Jasmine achieved what he couldn't. He is excited that his famous friends reached out to him. "Vijender and others are like family. When Jasmine won the title in the World Boxing Championships, they were all celebrating as if it was their own medal. With this medal, my niece has once again stamped Bhiwani's name on world boxing," he said.

Jasmine's mother, Joginder Kaur, overwhelmed by the crowd that descended at her place, said she's been busy all morning. Every guest has been taking pains to explain to her what Jasmine has achieved. "People tell me that she is one of the strongest in the ring and is a world champion in her weight category. But I tell them, for me, she will always remain Chinu... it's what everyone calls her at home. She has been a lucky child for me. She was born after I lost an infant son; after her birth, I lost two daughters because of some ailments," she recalled. "Apart from her medals, the proudest day for us was when she joined the Indian Army's Corps of Military Police," she said.

**Nearly 250 girls train in 20-odd academies in Bhiwani alone**

Like her mother said, Jasmine was lucky to be born in Haryana's boxing hub and to have an uncle who was a reputed pugilist. It was in the late 1990s that Parminder, along with Vijender, joined the Bhiwani Boxing Club, which would later become a nursery for world-class pugilists. With the success of boxers from the region, the sport caught the fancy of youths — first boys, and then girls, who, by 2002, could be seen sparring in the ring.

It was around this time that a reputed woman boxer, Meena Kumari, shifted base to Bhiwani to train with the area's illustrious coach, Jagdish Singh of the Bhiwani Boxing Club, who had spotted the early spark in Vijender.

At the club, which is just four kilometres from the Lamboriya family home, Jagdish Singh said Jasmine's medal was something that was waiting to happen. "In 2002, when I introduced women's boxing in Bhiwani, most of Haryana's winners were from Rewari and Hisar. At that time, there used to be one-two bouts in some categories.

But then the likes of Meena Kumari, who won the bronze in the 48-kg category in the 2002 World Boxing Championships in Turkey, and Renu Gora, who won the bronze in the 80-kg category in the 2006 World Boxing Championships in New Delhi, put Bhiwani on the women's boxing map. In recent years, the number of participants has increased at the district level – even at the junior level.

Nearly 250 girls train in 20-odd academies in Bhiwani alone.


## VIRINCHI LIMITED

**Regd office:** 8-2-672/5 & 6, 4th Floor, Ilyas Mohammed Khan Estate, Road No. 1, Banjara Hills, Hyderabad-500 034, Telangana. Tel: 040 4372 8111.
**Email id:** investors@virinchi.com **Website:** www.virinchi.com
**CIN:** L72200TG1990PLC011104

**SPECIAL WINDOW FOR RE-LODGEMENT OF TRANSFER REQUESTS OF PHYSICAL SHARES**

Pursuant to SEBI Circular No.SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97, dated July 02, 2025, the Company is pleased to offer one time special window for physical shareholders to submit re-lodgement requests for the transfer of shares. The Special Window will be open from July 07, 2025 to January 06, 2026 and is applicable to cases where original share transfer requests were lodged prior to April 01, 2019 and were returned or rejected due to deficiencies in documentation, process or any other reason. The shares re-lodged for transfer will be processed only in dematerialized form during this window. Eligible shareholders may submit their transfer requests along with the requisite documents to the Company's Registrar and Share Transfer Agent (RTA) at Aarthi Consultants Private Limited, Unit: Virinchi Limited, 1-2-285, Domalguda Hyderabad - 500029, Telangana, India, Phone: 040-27638111 within the stipulated period.

**UPDATE KYC AND CONVERT PHYSICAL SHARES INTO DEMAT MODE**

The shareholders who are holding shares in physical form are requested to update their KYC and also requested to convert their physical share Certificates in to dematerialized form (electronic form).

For **Virinchi Limited**
Sd/-
**K Ravindranath Tagore**
Company Secretary
M.No. A18894

Date: 15.09.2025
Place: Hyderabad

## VIVO BIO TECH LIMITED

**Regd. Off:** 3rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5&6, Road No.1, Banjara Hills, Hyderabad - 500034, Telangana,India. **Ph.No.** 040-23313288
**Email ID:** investors@vivobio.com; **website:** www.vivobio.com
**CIN:** L65993TG1987PLC007163

**SPECIAL WINDOW FOR RE-LODGEMENT OF TRANSFER REQUESTS OF PHYSICAL SHARES**

Pursuant to SEBI Circular No.SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97, dated July 02, 2025, the Company is pleased to offer one time special window for physical shareholders to submit re-lodgement requests for the transfer of shares. The Special Window will be open from July 07, 2025 to January 06, 2026 and is applicable to cases where original share transfer requests were lodged prior to April 01, 2019 and were returned or rejected due to deficiencies in documentation, process or any other reason. The shares re-lodged for transfer will be processed only in dematerialized form during this window. Eligible shareholders may submit their transfer requests along with the requisite documents to the Company's Registrar and Share Transfer Agent (RTA) at Aarthi Consultants Private Limited, Unit: Vivo Bio Tech Limited, 1-2-285, Domalguda Hyderabad - 500029, Telangana, India, Phone: 040-27638111 within the stipulated period.

**UPDATE KYC AND CONVERT PHYSICAL SHARES INTO DEMAT MODE**

The shareholders who are holding shares in physical form are requested to update their KYC and also requested to convert their physical share Certificates in to dematerialized form (electronic form).

For **Vivo Bio Tech Limited**
Sd/-
**A V Kiran**
Company Secretary

Date: 15.09.2025
Place: Hyderabad

## भारतीय कंटेनर निगम लिमिटेड
## CONTAINER CORPORATION OF INDIA LTD.

(भारत सरकार का नवरत्न उपक्रम) (A Navratna Undertaking of Govt. of India)
NSIC, MDBP BUILDING, 3rd FLOOR, OKHLA INDUSTRIAL ESTATE, New Delhi-110020
**TENDER NOTICE (E-Tendering Mode Only)**

CONCOR invites online tender in two packet Open tendering system from the established manufacturer or an authorized dealer of an established manufacturer fulfilling the qualification criteria detailed in Clause 2.0 Section-II for supply of **"ENGINE COMPLETE ASSY P.NO 60265416 SANY / TAD 1151 265KW STAGE III A VOLVO" for Sany make RSTs at Container Corporation of India Ltd, (04 Nos.) ICD/Tughlakabad, New Delhi-110020, (01 No.) ICD/Mandideep, Bhopal, Madhya Pradesh- 462046, India** only through e-tendering mode. The bid document can only be downloaded after paying ₹ 1000/-* through online from the website **(www.tenderwizard.com/CCIL)**.

| | |
|---|---|
| Bid Reference | Tender No. CON/TKD/TECH/PUR/SANY ENGINE/2025/97742 |
| Name of Supply | ENGINE COMPLETE ASSY P.NO 60265416 SANY / TAD 1151 265KW STAGE III A VOLVO |
| Tendered Quantity | 05 Nos. |
| Estimated Cost | ₹ 2,03,61,664/- |
| Delivery Schedule | Within 210 days from the date of PO |
| Earnest Money | ₹ 4,07,234/-* through e-payment (NEFT/RTGS) |
| Tender processing fee (Non refundable) | ₹3540/- inclusive of all taxes and duties through online payment gateway. |
| Period of Tender Sale (online) | From 15.09.2025 from 15:00 hrs to 06.10.2025 upto 16:00 hrs. |
| Date and time of Submission of Bid | On or before – 06.10.2025 Up to 17.00 hrs. |
| Date and time of opening of Bid | 07.10.2025 at 15:30 hrs. |
| Place of Opening and Communication Address | General Manager /Technical/AREA-1, Container Corporation of India Ltd. NSIC, MDBP BUILDING, 3rd FLOOR, OKHLA INDUSTRIAL ESTATE, New Delhi-110020 |

***Exemption for MSE** CONCOR reserves the right to reject any or all the tenders without assigning any reasons thereof. For complete details logon to **www.tenderwizard.com/CCIL**. **GM/T/Area-1**

## IFCI LIMITED
आई एफ सी आई लिमिटेड
(A Government of India Undertaking)
(भारत सरकार का उपक्रम)

Regd. Office:
IFCI Tower, 61 Nehru Place, New Delhi-110019
Tel: 011-41732000 / 41792800
Email:complianceofficer@ifciltd.com
Website: www.ifciltd.com
CIN: L74899DL1993GOI053677

**NOTICE REGARDING LOSS OF SECURITIES**

NOTICE is hereby given that share certificate(s) No. 206409 for 800 equity shares of ₹5/- (Rupees Five only) face value each bearing Distinctive Nos. from 13565541 to 13566340 (both inclusive) of Deccan Cements Limited, registered in the name of IFCI Limited (Old Name: Industrial Finance Corporation of India Ltd.) have been lost/ misplaced. We have applied to the company to issue duplicate share certificate(s). Any person who has/have any claim in respect of the said shares certificate(s) should lodge such claim with the Company at its Registered Office – Deccan Cements Limited, "Deccan Chambers", 6-3-666/B, Somajiguda, Hyderabad – 500082, India, Tel: 040-23310168, within 15 days of the publication of this notice, after which no claim will be entertained and the company will proceed to issue duplicate share certificates(s).

**Date : 15th September, 2025**
**Place : New Delhi**
Sd./-
DGM (Treasury)

## PGIM India Mutual Fund
## PGIM India Asset Management Private Limited

4th Floor, C wing, Laxmi Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400 051.
**Tel.:** +91 22 6159 3000. **Fax:** +91 22 6159 3100
**CIN:** U74900MH2008FTC187029 **Toll Free No.:** 1800 266 7446
**Website:** www.pgimindia.com/mutual-funds/

**NOTICE**

Notice is hereby given that PGIM India Trustees Private Limited, Trustee to PGIM India Mutual Fund, has approved declaration of Income Distribution cum Capital Withdrawal (IDCW) under the following schemes of PGIM India Mutual Fund with **September 17, 2025** as the record date: -

| Name of the Schemes | Plans / Options | Quantum of IDCW per unit (Gross of Statutory Levy, if any)* (₹) | Face Value (₹ Per Unit) | NAV of IDCW Option as on September 10, 2025 (₹ per unit)# |
|---|---|---|---|---|
| PGIM India Arbitrage Fund | Regular Plan - Monthly IDCW Op-tion | 0.0452 | 10 | 11.2073 |
| | Direct Plan - Monthly IDCW Op-tion | 0.0458 | 10 | 11.3669 |
| PGIM India Aggressive Hybrid Equity Fund | Regular Plan - Monthly IDCW Op-tion | 0.1649 | 10 | 24.2500 |
| | Direct Plan - Monthly IDCW Op-tion | 0.1842 | 10 | 27.0900 |
| PGIM India Equity Savings Fund | Regular Plan - Monthly IDCW Op-tion | 0.0654 | 10 | 12.7328 |
| | Direct Plan - Monthly IDCW Op-tion | 0.0718 | 10 | 13.9794 |

**#Pursuant to payment of IDCW, the NAV of the above-mentioned option of the Schemes would fall to the extent of payout and statutory levy, if any.**

IDCW will be paid to those unit holders whose names appear in the records of the Registrar as at the close of business on the record date. For units in dematerialized form, all unit holders whose names appear in the beneficiary position file downloaded from the depositories as on the record date will be entitled to receive the IDCW.

*The IDCW distribution will be subject to the availability of distributable surplus under the schemes and may be lower to the extent of distributable surplus available on the Record Date.

**For PGIM India Asset Management Private Limited**
**(Investment Manager for PGIM India Mutual Fund)**

**Place** : Mumbai
**Date** : September 12, 2025
**Sd/-**
**Authorized Signatory**

Unit holders are requested to update their PAN, KYC, email address, mobile number, nominee details with AMC and are also advised to link their PAN with Aadhaar Number. Further, Unit holders can view the Investor Charter available on website of the Mutual Fund as well as check for any unclaimed redemptions or Income Distribution cum Capital Withdrawal ('IDCW') payments.

**MUTUAL FUND INVESTMENTS ARE SUBJECT TO MARKET RISKS, READ ALL SCHEME RELATED DOCUMENTS CAREFULLY.**

FORM G
INVITATION FOR EXPRESSION OF INTEREST FOR
## M/S PANCHTATWA MILK INDUSTRIES PRIVATE LIMITED

**engaged in Procuring, Processing & Pasteurizing of Milk and Manufacturing of Various Milk value added products Like Ghee, Butter, Skimmed Milk Powder and other Bi-Products Etc. (Under sub-regulation (1) of regulation 36A of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016)**

**RELEVANT PARTICULARS**

| | | |
|---|---|---|
| 1. | Name of the corporate debtor along with PAN & CIN/ LLP No. | **M/s Panchtatwa Milk Industries Private Limited** PAN: AAJCP4891J CIN: U40100PN2015PTC156614 |
| 2. | Address of the registered office | Gat No. 307 Takali Fata Daund Pilanwadi, Pune, Maharashtra - 412207 |
| 3. | URL of website | - |
| 4. | Details of place where majority of fixed assets are located | Gat No. 307 Takali Fata Daund Pilanwadi, Pune, Maharashtra - 412207 |
| 5. | Installed capacity of main products/ services | 4,00,000 Litres per day - Milk Processing & Milk Products, 50,000 Litres per day - Milk Pouching, 30 Ton/Day - Milk Powder, 20 Ton/Day – Butter, 115 Ton/Day – Ghee |
| 6. | Quantity and value of main products/ services sold in last financial year | Rs 576,183,080 as on 31.03.2022 |
| 7. | Number of employees/ workmen | 12 employees as per the information available |
| 8. | Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors are available at URL: | Can be obtained from RP through the following email id: ibc.panchtatwa@gmail.com |
| 9. | Eligibility for Resolution Applicants under section 25(2)(h) of the Code is available at URL: | Eligibility Criteria is mentioned in the detailed invitation of EOI and can be obtained from RP through the following email id: ibc.panchtatwa@gmail.com |
| 10. | Last date for receipt of expression of interest | 30th September 2025 (Tuesday) |
| 11. | Date of issue of provisional list of prospective resolution applicants | 05th October 2025 (Sunday) |
| 12. | Last date for submission of objections to provisional list | 10th October 2025 (Friday) |
| 13. | Date of issue of final list of prospective resolution applicants | 13th October 2025 (Monday) |
| 14. | Date of issue of information memorandum, evaluation matrix and request for resolution plans to Prospective Resolution Applicants | 15th October 2025 (Wednesday) |
| 15. | Last date for submission of resolution plans | 14th November 2025 (Friday) |
| 16. | Process email id to submit Expression of Interest | ibc.panchtatwa@gmail.com |
| 17. | Details of the corporate debtor's registration status as MSME | Udyog Aadhaar Number MH26A0034758 valid till 30/06/2022 |

Sd/-
**Anshul Gupta**
**Resolution Professional**
**In the matter of M/s Panchtatwa Milk Industries Private Limited**
IBBI/IPA-002/IP-N00310/2017-2018/10899
AFA valid upto: 31.12.2025
**Email Id:** contactanshulgupta@gmail.com

**Date: 15-09-2025**
**Place: Mumbai**

## RUPA® RUPA & COMPANY LIMITED

**CIN: L17299WB1985PLC038517**
**REGD. OFFICE: Metro Tower, 8th Floor**
**1, Ho Chi Minh Sarani, Kolkata - 700 071**
**PHONE: +91 33 4057 3100; FAX: +91 33 2288 1362**
**E-MAIL: investors@rupa.co.in; WEBSITE: www.rupa.co.in**

**100 Days Campaign – "SAKSHAM NIVESHAK" : July 28, 2025 to November 06, 2025**

**NOTICE TO SHAREHOLDERS**

In compliance with the Circular issued by Investor Education and Protection Fund Authority ('IEPFA'), Ministry of Corporate Affairs ('MCA') dated July 16, 2025, Rupa & Company Limited ('the Company') is running a 100 Days campaign **"Saksham Niveshak"**, **from July 28, 2025 to November 06, 2025**.

This campaign aims to provide the shareholders with an opportunity to claim their unpaid/unclaimed dividends before these are transferred to the Investor Education and Protection Fund (IEPF). Shareholders are also encouraged to update their KYC details, Contact details, Bank Account details, Choice of Nomination and Specimen Signature.

Details of unpaid/unclaimed dividend lying with the Company are available on the Company's website at https://rupa.co.in/unclaimed-dividend-iepf.

**Shareholders holding shares in dematerialized form** are requested to reach out to their respective Depository Participant (DP) to update their KYC and other relevant details.

**Shareholders holding shares in physical form** are requested to reach out to the Company's Registrar and Transfer Agent (RTA), Maheshwari Datamatics Private Limited, at 23 R. N. Mukherjee Road, 5th Floor, Kolkata - 700 001, E-mail: compliance@mdplcorporate.com, Phone: 033-2248 2248 / 033-2243 5029. The forms along with requisite documents to be submitted are available on the Company's website at https://rupa.co.in/notice-and-forms-for-shareholders and also on the RTA's website at www.mdpl.in

For any further clarifications or queries, please reach out to the RTA at the above details or the Company at investors@rupa.co.in

We strongly urge all eligible shareholders of the Company to utilize this opportunity to secure their rightful entitlements and ensure that their records are up to date.

**For Rupa & Company Limited**
**Sd/-**
**Sumit Jaiswal**
**Company Secretary & Compliance Officer**
**(ICSI Membership No. F9485)**

**Place: Kolkata**
**Date: 14.09.2025**

# జైస్మిన్, మీనాక్షి పసిడి పంచ్

- నుపుర్‌కు రజతం, పూజకు కాంస్యం
- ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ 2025



**లివర్‌పూల్ (ఇంగ్లాండ్) :** వరల్డ్ బాక్సింగ్ (డబ్ల్యూ) ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత్ రెండు బంగారు పతకాలు సహా నాలుగు మెడల్స్ సాధించింది. 20 మంది బాక్సర్లతో వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడిన భారత్.. నాలుగు పతకాలు మహిళల విభాగంలోనే సాధించటం విశేషం. మహిళల 48 కేజీల విభాగంలో మీనాక్షి, మహిళల 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియలు పసిడి పంచ్ విసిరారు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో తొలుత జైస్మిన్ బంగారు పతకంతో మెరిసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ తొలి రౌండ్లోనే నిష్క్రమించిన జైస్మిన్.. తాజాగా ఒలింపిక్ సిల్వర్ మెడలిస్ట్‌ను ఓడించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచింది. మూడు రౌండ్లలో తొలుత జైస్మిన్ వెనుకంజ వేసింది. తొలి రౌండ్లో ఐదుగురు న్యాయమూర్తులు 3-2తో పోలాండ్ బాక్సర్, పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జూలియ వైపు మొగ్గుచూపారు. డిఫెన్స్‌ను పక్కనపెట్టిన జైస్మిన్.. తర్వాతి రెండు రౌండ్లలో ఎదురుదాడి చేసింది.



ఫలితంగా ఐదుగురు న్యాయనిర్ణేతలు 4-1తో జైస్మిన్‌ను విజేతగా ఎంచుకున్నారు. మహిళల 48 కేజీల విభాగంలో కజకిస్తాన్ బాక్సర్ నజీమ్ రెండో రౌండ్లో 3-2తో మీనాక్షిపై పైచేయి సాధించినా.. తొలి, మూడో రౌండ్లో మీనాక్షి 4-1తో ఆధిపత్యం చెలాయించింది. 4-1తో పసిడి పోరులో నెగ్గిన మీనాక్షి ప్రపంచ చాంపియన్‌గా అవతరించింది.

మహిళల విభాగంలో 80 కేజీల విభాగం సెమీఫైనల్లో పూజ రాణి పరాజయం పాలైంది. ఇంగ్లాండ్ బాక్సర్ చేతిలో 1-4తో ఓటమి పాలైంది. దీంతో పూజ రాణి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 80ం కేజీల విభాగం ఫైనల్ హోరాహోరీగా సాగింది. తొలి రౌండ్లో 2-3, రెండో రౌండ్లో 2-3, మూడో రౌండ్లోనూ 2-3తో నుపుర్ గట్టి పోటీ ఇచ్చింది. ఐదుగురు న్యాయ నిర్ణేతల్లో ఇద్దరు నుపుర్‌కు, ముగ్గురు పోలాంబ్ బాక్సర్ అజట వైపు మొగ్గ చూపారు. దీంతో నుపుర్ సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకుంది.

# అమ్మాయిలకు నిరాశే

- ఫైనల్లో 1-4తో భారత్ ఓటమి
- మహిళల హాకీ ఆసియా కప్



**గాంగ్జు (చైనా) :** 2025 మహిళల హాకీ ఆసియా కప్ విజేతగా చైనా నిలిచింది. ఆదివారం చైనాలోని గాంగ్జులో జరిగిన ఫైనల్లో భారత్‌పై 4-1తో ఆతిథ్య చైనా సాధికారిక విజయం సాధించింది. టైటిల్ పోరులో తొలి నిమిషంలోనే పెనాల్టీ కార్నర్‌లు సాధించిన భారత్.. 1వ నిమిషంలోనే 1-0 ఆధిక్యం సాధించింది. ఫార్వర్డ్ నవనీత్ కౌర్ మ్యాచ్ మొదలైన 59వ క్షణంలోనే పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. భారత్‌కు 1-0తో ఆధిక్యంతో పాటు మానసికంగా పైచేయి సాధించేలా చేసింది. తొలి క్వార్టర్‌లో చైనాను నిలువరించిన భారత్ డిఫెన్స్.. రెండు, మూడో క్వార్టర్స్‌లో గోల్ కోల్పోయింది. 21వ నిమిషంలో జిక్సియా, 41వ నిమిషంలో లీ హాంగ్‌లు గోల్స్ కొట్టారు. దీంతో రెండో క్వార్టర్‌లో స్కోరు సమం చేసిన చైనా.. మూడో క్వార్టర్‌లో 2-1తో ముందంజ వేసింది. నాల్గో క్వార్టర్‌లో రెండు గోల్స్ కొట్టిన చైనా.. 4-1తో తిరుగులేని ఆధిపత్యం చూపించింది. 52వ నిమిషంలో జాంగ్, 54వ నిమిషంలో చెన్ చైనాకు గోల్స్ కొట్టారు. చైనాకు ఏడు పెనాల్టీ కార్నర్‌లు లభించగా ఓ సారి మాత్రమే గోల్‌గా మలిచింది. భారత్‌కు నాలుగు పెనాల్టీ కార్నర్‌లు దక్కగా.. ఒక్క గోల్ సాధించింది. తొలి నిమిషంలోనే మూడు పెనాల్టీ కార్నర్‌లు సాధించిన భారత్.. నాల్గో పెనాల్టీని 40వ నిమిషంలో గెల్చుకుంది. కానీ గోల్‌గా మలచటంలో విఫలమైంది. ఆసియా కప్ విజేతగా నిలిచిన చైనా 2026 హాకీ వరల్డ్‌కప్‌కు నేరుగా అర్హత సాధించగా.. భారత్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించింది.

# రన్నరప్‌తో సరి

**సాత్విక్-చిరాగ్, లక్ష్యసేన్ సిల్వర్ షో**
**హాంగ్‌కాంగ్ ఓపెన్ సూపర్ 300**



**హాంగ్‌కాంగ్ సిటీ :** హాంగ్‌కాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సాత్విక్-చిరాగ్, లక్ష్యసేన్ రన్నరప్‌గా నిలిచారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు రజత పతకం సాధించగా.. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్ సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. ఈ ఏడాది తొలిసారి ఫైనల్లో ఆడిన సాత్విక్ జోడీ, లక్ష్యసేన్‌లు పసిడి పతకానికి అడుగు దూరంలో ఆగిపోయారు. ఆదివారం జరిగిన మెన్స్ డబుల్స్ ఫైనల్లో వరల్డ్ నం.7 చైనా షట్లర్లు లియాంగ్ కెంగ్, వాంగ్ చెంగ్‌లు 19-21, 21-14, 21-17తో మూడు గేమ్‌ల మ్యాచ్‌లో సాత్విక్, చిరాగ్‌పై గెలుపొందారు. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో 19-19తో స్కోరు సమం కాగా.. వరుసగా రెండు పాయింట్లతో సాత్విక్, చిరాగ్‌లు పైచేయి సాధించారు. రెండో గేమ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఏ దశలోనూ సాత్విక్,చిరాగ్ జోడీ పోటీ ఇవ్వలేకపోయింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లోనూ చైనా షట్లర్లు ఉత్తమ ప్రదర్శన చేశారు. 2-11తో విరామ సమయానికే చేతులెత్తేసిన సాత్విక్, చిరాగ్‌లు ద్వితీయార్థంలోనూ పుంజుకోలేదు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో వరల్డ్ నం.4 చైనా షట్లర్ లీ షి ఫెంగ్ 21-15, 21-12తో లక్ష్యసేన్‌పై విజయం సాధించాడు. 45 నిమిషాల్లోనే ముగిసిన ఫైనల్లో.. తొలి గేమ్‌లో 10-10 వరకు పోటీనిచ్చిన లక్ష్యసేన్ ఆ తర్వాత వెనుకంజ వేశాడు. రెండో గేమ్‌లో 4-4 తర్వాత లక్ష్యసేన్‌పై ఆధిపత్యం చెలాయించిన లీ షి ఫెంగ్‌కు ఆ తర్వాత పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్‌లు.. సింగిల్స్‌లో లక్ష్యసేన్ రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై
# ఎలాంటి ఫిర్యాదు లేదు

- డాక్టర్ మల్లు రవి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ మల్లు రవి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మల్లురవి నేతృత్వంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ భేటీ నిర్వహించారు. నేతల మధ్య విభేదాలు, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై కమిటీ చర్చించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన మల్లు రవి తమకు ఫిర్యాదు రాలేదు కాబట్టే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో చర్చ జరగలేదని స్పష్టం చేశారు. తమకు ఫిర్యాదు రావాలని లేదా పీసీసీ చీఫ్ అయినా తమకు చెప్పిన వాటిపై చర్చ ఉంటుందని వివరించారు. బహిరంగంగా మాట్లాడితే అది ఎదుటివారికంటే ఎక్కువ పార్టీకి నష్టం చేస్తుందని హితవు పలికారు. నేతల మధ్య విభేదాలపై స్పందిస్తూ.. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని అందరూ సమన్వయం పాటించాలని కోరారు. ఏదైనా ఇబ్బందులుంటే తమకు, పీసీసీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. శ్రీరంగ నీతులు చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ గతంలో అవసరం లేకపోయినా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్ తాను తవ్వుకున్న గోతిలో తానే పడ్డారని విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పందిస్తూ ఎమ్మెల్యేల అభిప్రాయానికి అనుగుణంగా స్పీకర్ నిర్ణయం ఉంటుందన్నారు. కమిటీ భేటీ సందర్భంగా దళిత నేతతో గొడవ విషయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసు ఇచ్చింది. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

**బీజేపీకి మద్దతిచ్చిన వ్యక్తి కోసం నాకు నోటీసులిచ్చారు : నర్సారెడ్డి**

క్రమశిక్షణ కమిటీతో సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో తనపై అట్రాసిటీ కేసు నమోదు చేశారని కమిటీకి చెప్పానన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చిన వ్యక్తి ఫిర్యాదుపై నాకు నోటీసులు ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదని చెప్పారు. తాను దళితుల సహకారంతోనే రాజకీయంగా ఎదిగానని దళితులకే ఎక్కువ పదవులు ఇచ్చినట్టు చెప్పారు.


**Admission Notification for "B" Category (Management Quota 30%) Seats including NRI Seats (MBA/ M.Tech) A/Y 2025-26**

**GURU NANAK INSTITUTIONS TECHNICAL CAMPUS (Non-Minority)**
Autonomous Institution, Khanapur (V), Ibrahimpatnam (M), Ranga Reddy District – 501 506, Telangana, Ph:08414-202120

**Branch / Intake : MBA – 180/54, M.Tech- CSE - 18/5**
**Tuition Fee: MBA : Rs.60,000/-, M.Tech- CSE :Rs.75,000/-**

**GURU NANAK INSTITUTE OF TECHNOLOGY (Non-Minority)**
Autonomous Institution, Khanapur (V), Ibrahimpatnam (M) Ranga Reddy District– 501 506, Telangana, Ph:08414-20 21 22

**Branch/intake: MBA – 60/18, Tuition Fee: MBA -Rs.60,000/-**

Applications are invited for B Category seats 30% / Foreign Nationals / Overseas Citizen of India (FN / OCI) Category15% Supernumerary Seats of intake for the academic year 2025-26. For admissions, forms and instructions can be download from our website https://www.gniindia.org/b-category-admisson.html or College Campus, Filled application forms should reach on or before 26-09-2025, the application form - Free of Cost – Contact with representative or in person. The admission will be made as per the norms of Govt. of TG – TGCHE

Date: 14-09-2025 by Director / Principal



**VIRINCHI LIMITED**

**Regd office:** 8-2-672/5 & 6, 4th Floor, Ilyas Mohammed Khan Estate, Road No. 1, Banjara Hills, Hyderabad-500 034, Telangana. Tel: 040 4372 8111.
**Email id:** investors@virinchi.com **Website:** www.virinchi.com
**CIN:** L72200TG1990PLC011104

**భౌతిక వాటాల యొక్క బదిలీ అభ్యర్థనల యొక్క రీ-లాడ్జిమెంట్ కొరకు ప్రత్యేక విండో**

సెబీ సర్క్యులర్ నెం. ఎస్ఇబిఐ/హెచ్ఓ/ఎంఐఆర్ఎస్‌డి/ఎంఐఆర్ఎస్‌డి/-పిఓడి/పి/సిఐఆర్/2025/97, తేది 2 జూలై, 2025ను అనుసరించి, వాటాల బదిలీ కొరకు రీ-లాడ్జిమెంట్ అభ్యర్థనలు సమర్పించుటకు భౌతిక వాటాదారుల కొరకు ఒన్-టైమ్ స్పెషల్ విండో ఆఫర్ చేస్తున్నందుకు సంతోషిస్తున్నాం. ఈయొక్క ప్రత్యేక విండో 7 జూలై 2025 నుండి 6 జనవరి 2026 వరకు తెరిచి ఉంటుంది, మరియు ఎవరైతే త1 ఏప్రిల్, 2019కన్నా ముందుగా ఒరిజినల్ షేర్ ట్రాన్స్‌ఫర్ అభ్యర్థనలు లాడ్జ్ చేశారో మరియు డాక్యుమెంటేషన్‌లో లోపాల వల్ల తిరిగివచ్చిన/తిరస్కరించబడిన, ప్రాసెస్ లేదా ఏ ఇతర కారణం వల్లనైనా .. ఆ కేసులకు ఇది వర్తిస్తుంది. ఈ విండో సమయంలో బదిలీ కొరకు వాటాలను డీమెటీరియలైజ్డ్ ఫార్మ్‌లో రీ-లాడ్జ్ చేసినవి మాత్రమే ప్రాసెస్ చేయబడును.
అర్హులైన వాటాదారులు తమ బదిలీ అభ్యర్థనలను అవసరమైన డాక్యుమెంట్లతోపాటు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ), వద్ద :- ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ : విరించి లిమిటెడ్, 1-2-285, దోమల్‌గూడ, హైదరాబాద్-500029, తెలంగాణ, ఇండియా, ఫోన్: 040-27638111., నకు నిర్దేశిత వ్యవధిలోగా సమర్పించాలి.

**కెవైసిని అప్‌డేట్ చేయాలి మరియు భౌతిక వాటాలను డీమ్యాట్ మోడ్‌లోకి మార్చాలి**

వాటాదారులు ఎవరైతే తమ వాటాలను భౌతిక రూపంలో కలిగియున్నారో వారు తమ కెవైసిని అప్‌డేట్ చేయాలి మరియు ఫిజికల్ షేర్ సర్టిఫికేట్స్‌ను డీమెటీరియలైజ్డ్ ఫార్మ్ (ఎలెక్ట్రానిక్ ఫార్మ్) లోకి మార్చుకోవాలని కోరుతున్నాం.

For **Virinchi Limited**
సం/-
కె.రవీంద్రనాథ్ టాగోర్
కంపెనీ సెక్రటరీ
M.No. A18894

తేది : 15.09.2025
ప్రదేశం : హైదరాబాద్



**VIVO BIO TECH LIMITED**

**Regd. Off:** 3rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5&6, Road No.1, Banjara Hills, Hyderabad - 500034, Telangana,India. **Ph.No.** 040-23313288
**Email ID:** investors@vivobio.com; **website:** www.vivobio.com
**CIN:** L65993TG1987PLC007163

**భౌతిక వాటాల యొక్క బదిలీ అభ్యర్థనల యొక్క రీ-లాడ్జిమెంట్ కొరకు ప్రత్యేక విండో**

సెబీ సర్క్యులర్ నెం. ఎస్ఇబిఐ/హెచ్ఓ/ఎంఐఆర్ఎస్‌డి/ఎంఐఆర్ఎస్‌డి-పిఓడి/పి/సిఐఆర్/2025/97, తేది 2 జూలై, 2025ను అనుసరించి, వాటాల బదిలీ కొరకు రీ-లాడ్జిమెంట్ అభ్యర్థనలు సమర్పించుటకు భౌతిక వాటాదారుల కొరకు ఒన్-టైమ్ స్పెషల్ విండో ఆఫర్ చేస్తున్నందుకు సంతోషిస్తున్నాం. ఈయొక్క ప్రత్యేక విండో 07 జూలై 2025 నుండి 06 జనవరి 2026 వరకు తెరిచి ఉంటుంది, మరియు ఎవరైతే 1 ఏప్రిల్, 2019కన్నా ముందుగా ఒరిజినల్ షేర్ ట్రాన్స్‌ఫర్ అభ్యర్థనలు లాడ్జ్ చేశారో మరియు డాక్యుమెంటేషన్‌లో లోపాల వల్ల తిరిగివచ్చిన/తిరస్కరించబడిన, ప్రాసెస్ లేదా ఏ ఇతర కారణం వల్లనైనా .. ఆ కేసులకు ఇది వర్తిస్తుంది. ఈ విండో సమయంలో బదిలీ కొరకు వాటాలను డీమెటీరియలైజ్డ్ ఫార్మ్‌లో రీ-లాడ్జ్ చేసినవి మాత్రమే ప్రాసెస్ చేయబడును.
అర్హులైన వాటాదారులు తమ బదిలీ అభ్యర్థనలను అవసరమైన డాక్యుమెంట్లతోపాటు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ), వద్ద :- ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ : వివో బయోటెక్ లిమిటెడ్, 1-2-285, దోమల్‌గూడ, హైదరాబాద్-500029, తెలంగాణ, ఇండియా, ఫోన్: 040-27638111., నకు నిర్దేశిత వ్యవధిలోగా సమర్పించాలి.

**కెవైసిని అప్‌డేట్ చేయాలి మరియు భౌతిక వాటాలను డీమ్యాట్ మోడ్‌లోకి మార్చాలి**

వాటాదారులు ఎవరైతే తమ వాటాలను భౌతిక రూపంలో కలిగియున్నారో వారు తమ కెవైసిని అప్‌డేట్ చేయాలి మరియు ఫిజికల్ షేర్ సర్టిఫికేట్స్‌ను డీమెటీరియలైజ్డ్ ఫార్మ్ (ఎలెక్ట్రానిక్ ఫార్మ్) లోకి మార్చుకోవాలని కోరుతున్నాం.

For **Vivo Bio Tech Limited**
సం/-
ఎ వి కిరణ్
కంపెనీ సెక్రటరీ

తేది : 15.09.2025
ప్రదేశం : హైదరాబాద్



**NCC LIMITED**

CIN: L72200TG1990PLC011146
Regd. Office: NCC House, Madhapur, Hyderabad – 500 081
E-mail: ho.secr@nccltd.in Website: www.ncclimited.com,
Ph. No.040-23268888

**ప్రకటన**

**100 రోజుల ప్రచారం- "సాక్షం నివేషక్"- కెవైసి మరియు ఇతర సంబంధిత అప్‌డేట్స్ కొరకు మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ ('ఐఇపిఎఫ్')నకు చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్ల బదిలీని నివారించుటకు షేర్‌హోల్డర్ల ఎంగేజ్‌మెంట్**

ఎన్‌సిసి లిమిటెడ్ ("యువర్ కంపెనీ") యొక్క వాటాదారులకు ఇక్కడ ఇస్తున్న ప్రకటన ఏమనగా.. ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ ('ఐఇపిఎఫ్'), మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ("ఎంసిఏ") లెటర్ తేది : జూలై 16, 2025 అనుసరించి మీ కంపెనీ **"సాక్షం నివేషక్"** 100 రోజుల ప్రచారాన్ని జూలై 28, 2025 నుండి నవంబర్ 06, 2025 వరకు చేపట్టింది. ఈ ప్రచార సమయంలో తమ డివిడెండ్‌ను క్లెయిమ్ చేయని లేదా వారి కెవైసి మరియు నామినేషన్ వివరాలను అప్‌డేట్ చేయని లేదా క్లెయిమ్ చేయని డివిడెండ్లు మరియు వాటాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్న వాటాదారులందరూ కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("ఆర్‌టిఏ"), కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (యూనిట్ : ఎన్‌సిసి లిమిటెడ్) వద్ద : సెలీనియమ్ టవర్-బి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, శేరిలింగంపల్లి, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032,తెలంగాణ, టోల్‌ఫ్రీ నెం : 1800-309-4001 లేదా

ఇమెయిల్ : einward.ris@kfintech.com, మరియు కంపెనీకి ho.secr@nccltd.in., వద్దకు వ్రాయాలి.

తదుపరిగా వాటాదారులు గమనించాల్సింది ఏమనగా.. తమ కెవైసి, బ్యాంక్ మ్యాన్‌డేట్స్, నామినీ అప్‌డేట్ చేయుటకు మరియు కాంటాక్ట్ ఇన్ఫర్మేషన్, వగైరా మరియు వారి చెల్లించని /క్లెయిమ్ చేయని డివిడెండ్‌ను క్లెయిమ్ చేయుటకు, ఐఇపిఎఫ్ అథారిటీకి ఏవైతే వారి వాటాలు మరియు డివిడెండ్ మొత్తం బదిలీ చేయబడకుండా నివారించుట కొరకు.

**For NCC Limited**
సం/-
సిసిర్ కె మిశ్రా
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం : హైదరాబాద్
తేది : 12 సెప్టెంబర్, 2025


## రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడివి?

- విద్యార్థులు, ఉద్యోగులకిచ్చేందుకు లేవా?
- విద్యారంగ సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం : మాజీ మంత్రి హరీశ్ రావు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఉద్యోగులకు డీఏ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేందుకు డబ్బులేవంటున్న రేవంత్ సర్కార్‌కు రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ సర్కారు నిర్లక్ష్యంతో డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడి, 13 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంటే విద్యాశాఖ మంత్రిగా సీఎం ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

ఫ్యూచర్ సిటీకి రూ.ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్లు, మల్లన్నసాగర్ నుంచి మూసీలో గోదావరి నీళ్లు పోసేందుకు రూ.7,000 కోట్లు, జీహెచ్ఎంసీలో హై లెవెల్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు రూ.7 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం రూ.5 వేల కోట్లు, హెచ్ఎండీఏలో రూ.10 వేల కోట్లు, ఆర్ అండ్ బిలో రూ.16 వేల కోట్లు, గురుకులాలను గాలికి వదిలి రూ.25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ రూ.4,400 కోట్లు, మూసీ సుందరీకిరణకు రూ.లక్ష యాభై వేల కోట్లు మొత్తం రూ.2.5 లక్షల కోట్ల టెండర్లను కమిషన్లు దండుకునేందుకు రేవంత్ రెడ్డి పిలుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 9 ఏళ్లలో కరోనా, ఆర్థిక మాంద్యం సమయంలోనూ రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసిందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సగానికి సగం జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి యాజమాన్యాలదైతే, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూడైస్ రిపోర్ట్ ప్రకారం ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 47 వేల మంది పిల్లలు తగ్గారని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని ఇచ్చిన హామీని సర్కారు విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా బలహీనవర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 25న గురుకుల ఉపాధ్యాయుల బస్సుయాత్ర

- టీజీఏఆర్ఐఈఏ ప్రధాన కార్యదర్శి మధుసూదన్



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థల్లో 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు ఈనెల 24 వరకు న్యాయం చేయాలని టీజీఏఆర్ఐఈఏ ప్రధాన కార్యదర్శి ఏ మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 25న 150 మంది గురుకుల ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో బస్సుయాత్ర నిర్వహిస్తారని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో 317 జీవో బాధితుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో మధుసూదన్ మాట్లాడుతూ ఎస్సీ గురుకుల సొసైటీలో 317 జీవో అమల్లో జరిగిన వక్రీకరణలు, సంబంధం లేని జోన్‌లో కూడా ఉపాధ్యాయులను బదిలీ చేసి అవకతవకలు జరిగాయని చెప్పారు. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను కలిసి సొసైటీల్లో జరిగిన అన్యాయం, అక్రమాల గురించి వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, ముగ్గురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గురుకుల కార్యదర్శిని కలుస్తామని చెప్పారు. 317 జీవో వల్ల స్థానికత కోల్పోయి ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయం గురించి వివరిస్తామని అన్నారు. 371-డీ ఆర్టికల్‌కు రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 వ్యతిరేకమని వివరించారు. దాని ఆధారంగా ఇచ్చిన 317 జీవో వల్ల చాలా మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఏఆర్ఐఈఏ ప్రధాన కార్యదర్శిఎస్ గణేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జనార్ధన్, బిక్షం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ తెలంగాణ పేరును వాడుకోవద్దు : చెన్నయ్య

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

పీఆర్టీయూ తెలంగాణ పేరును వాడుకుంటున్న నాయకులకు తగిన శాస్తి జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి బి రత్నాకర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పేరును వాడుకోవద్దని కోరారు. ఈ సంఘాన్ని బలహీనపర్చాలని కుట్రలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. సంఘం పేరును వాడుకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు.

# పట్టణీకరణను అవకాశంగా మార్చుకోవాలి

- సామాజిక, ఆర్థిక కోణంలో సాంకేతిక పరిష్కారాలు అన్వేషించాలి :ఆర్కిటెక్ట్‌ల సదస్సులో హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

శరవేగంగా పెరుగుతున్న నగరీకరణ ప్రక్రియను ఒక సమస్యగా కాకుండా దేశాభివృద్ధికి ఒక అవకాశంగా చూడాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. అధిక జనాభా, పర్యావరణ సమస్యలు, కాలుష్య నియంత్రణ, వేగంగా పెరుగుతున్న నగరీకరణ వంటి సవాళ్లను ఎదుర్కోడానికి ఆర్కిటెక్ట్‌లు తమ సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న ఆలోచనలు చేయాలని తెలిపారు. వీటికి సామాజిక, ఆర్థిక కోణంలో సాంకేతిక పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత 'ఆర్కిటెక్చర్ రికనెక్ట్ సమ్మిట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

మన దేశంలో అత్యధిక జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉందని, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే దేశ స్థూల సంపద (జీడీపీ) పెరగాలని చెప్పారు. చైనా లాగా పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, వ్యవసాయ రంగం నుంచి వీలైనంత మందిని పారిశ్రామిక రంగానికి మళ్లిస్తే నగరీకరణ ప్రక్రియలో భాగంగా మన దేశాభివృద్ధి మరింత శీఘ్రతరం అవుతుందని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ గొప్ప ప్రజా రవాణా వ్యవస్థగా అత్యంత ఆదరణ పొందడానికి అనేక కొత్త ఆవిష్కరణలే కారణమని అన్నారు. నగరాల్లో ట్రాఫిక్ రద్దీ సమస్యకు మంచి ప్రజా రవాణా వ్యవస్థే సరైన పరిష్కారమని చెప్పారు. ప్రస్తుతమున్న సాంకేతిక, డిజిటల్ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకుంటూనే, సంప్రదాయంగా వస్తున్న సహజసిద్ధమైన భవన నిర్మాణ సూత్రాలను జోడించి, ప్రజల జీవన విధానాన్ని మరింత సులభతరం చేయడంలో ఆర్కిటెక్ట్‌లు తగు మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. నగరాల్లో ఎక్కువగా ఉన్న పేదరికం, సరైన గృహ సదుపాయాలు లేకపోవడం, ఆహ్లాదకరమైన బహిరంగ ప్రదేశాలు లేకపోవడం వల్ల నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. అందువల్ల గృహ నిర్మాణ రంగం అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి, వర్షాకాలంలో వరదనీటి ముంపు వంటి విపరీత పరిస్థితులను నగరాలు చవిచూస్తున్నాయని, వీటికి ఆర్కిటెక్ట్‌లు తగు పరిష్కార మార్గాలు అన్వేషించాలని తెలిపారు. వర్షపు నీటిని పొదుపు చేయడంలో సింగపూర్ చేపట్టిన చర్యలను ప్రస్తావిస్తూ, భూగర్భ నీటి స్థాయిని పెంచేలా తగు మార్గాలను అన్వేషించాలని, వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే నిర్మాణాలు తమ ప్రాజెక్టులలో అంతర్భాగం కావాలన్నారు.

రవాణా ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక ఆలోచనలు చేయాలని, అందుకు అనుగుణంగా నగరాల్లో మెట్రో మార్గాల వెంబడి బహుళ అంతస్తుల నివాస గృహాలను, కమర్షియల్ కాంప్లెక్స్‌లను, విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని మెట్రో ఎండీ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రధానంగా కర్బన ఉద్గారాలను తగ్గించడం ముఖ్యమని, హైదరాబాద్ మెట్రో రైల్ వ్యవస్థలో అటువంటి చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.

తాము చేపట్టిన ఇంధన పొదుపు, పర్యావరణహిత చర్యల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను పొందడమే ఇందుకు తార్కాణమని చెప్పారు. హైదరాబాద్ మెట్రో ఎంతో ఆదరణకు నోచుకోవడానికి సుఖవంతమైన ప్రయాణం, ఇంధన పొదుపు, మహిళలకు తగు ప్రాధాన్యతను ఇవ్వడం ప్రధాన కారణమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఆర్కిటెక్ట్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సందర్శించారు.

# మోడీ మనువాదం దేశానికి ప్రమాదకరం

- సదస్సులో కేరళ ఎమ్మెల్యే శాంతకుమారి



**తిరుపతి:** కేంద్రంలోని మోడీ మనువాదం దేశానికి ప్రమాదకరమని కేరళ ఎమ్మెల్యే శాంతకుమారి అన్నారు. తిరుపతి పెద్దకాపు లే ఔట్‌లోని యుటిఎఫ్ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రఘు అధ్యక్షతన 'దళితులు-మనువాదం' సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సులో శాంతకుమారి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తోందని, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేస్తోందని అన్నారు. దళితులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కేరళలో లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వం పోరాడుతోందని వివరించారు. దళితులను పూజారులుగా కేరళ ప్రభుత్వం నియమించిందని, ఇది దేశానికి ఆదర్శమని కొనియాడారు. కేరళలో దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ ఎన్నో కార్యక్రమాలను అక్కడి ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని, దళితుల హక్కులను కాలరాస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో వామపక్ష, లౌకిక శక్తులు ఒక తాటిపైకి వచ్చి వీటిని ప్రతిఘటించాలని తెలిపారు.

దేశ ప్రజలను చైతన్యవంతులను చేసి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ కడేరులో ప్రభుత్వం దళితుల భూములను దౌర్జన్యంగా సేకరిస్తోందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయని, రాబోయే రోజుల్లో దళితుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని కోరారు. దేశంలో బిజెపి విద్య, వైద్య, ఆర్థిక రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తోన్న విధానాలను తుచ తప్పకుండా చంద్రబాబు, పవన్ పాటిస్తున్నారని విమర్శించారు. టీడీపీలో అన్యమతం పేరుతో దళిత ఉద్యోగులను తొలగించారని, వారిని వెంటనే ఉద్యోగాల్లో తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పి అంజయ్య, రిటైర్డ్ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, ఎస్‌డి శ్రీను, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయిలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరపాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి కూనంనేని లేఖ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**



సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం ఆయన లేఖ రాశారు. 1947, ఆగస్టు 15న భారతదేశానికి ఆంగ్లేయుల నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. కానీ హైదరాబాద్ సంస్థానానికి రాలేదని తెలిపారు. హైదరాబాద్ సంస్థానంలో నైజాం, రాచరిక పాలన, భూస్వాములు, రజాకార్ల ఆగడాలు పరాకాష్టకే చేరాయని విమర్శించారు. దీంతో 1948, సెప్టెంబర్ 11న ఆంధ్రమహాసభ తరఫున రావి నారాయణరెడ్డి, ఏఐటీయూసీ తరఫున మఖ్దూం మొహియుద్దీన్, కమ్యూనిస్టు పార్టీ తరఫున బద్దం ఎల్లారెడ్డి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. ప్రజలంతా ఏకమై తిరుగుబాటు చేశారని పేర్కొన్నారు. 1948, సెప్టెంబర్ 17న పోలీసు చర్య పేరుతో హైదరాబాద్‌లోకి భారత సైన్యం ప్రవేశించగానే నిజాం లొంగిపోయారని తెలిపారు. అదేరోజు భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైందని వివరించారు. గతేడాది తెలంగాణ ప్రజాపరిపాలన దినోత్సవంగా ప్రభుత్వం జరిపిందని తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రజాపాలన దినోత్సవంగా జరపడం వల్ల నాటి చారిత్రక పోరాటాన్ని ఏ మాత్రం ప్రతిబింబించడం లేదని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా జరపడం సముచితమని సూచించారు. సాయుధ పోరాట చరిత్రను జాతీయ, రాష్ట్రస్థాయిలో పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. అమరవీరుల స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, దొడ్డి కొమరయ్య, షేక్ బందగీ, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ లాంటి సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వారి పేర్లు చిరస్థాయిగా నిలిచేలా ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు పెట్టాలని కోరారు.